క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం, పీడీ

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు అనితకుమారి, పీడీ లతాదేవి గురువారం తెలిపారు. వారు మాట్లాడుతూ 9వ తరగతి విద్యార్థిని లలిత అండర్–17 సాఫ్ట్ బాల్ పోటీలు, నవ్య అండర్–17 క్రికెట్ పోటీలు, శృతి, ప్రియాంక అండర్–14 బేస్‌బాల్ పోటీలు, హసిని, రోహిణి అండర్–14 సాఫ్ట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను హెచ్ఎం, ఉపాధ్యాయులు, పీడీలు అభినందించారు.

కబడ్డీ పోటీలకు ..



ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

కూడేరు: అన్నమయ్య జిల్లా చిట్వేలులో ఈ నెల 18 నుంచి 20 వరకూ నిర్వహించే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మండలంలోని జల్లిపల్లిహైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం వెంకటేష్ బాబు, పీడీ రిజ్వానా గురువారం తెలిపారు. అనంతపురంలోని జూనియర్ కాలేజ్‌లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్ –14 విభాగంలో 8వ తరగతి విద్యార్థినులు శైలజ, సుమ, అండర్–17 విభాగంలో సుమ్ము ప్రతిభ కనబరిచారన్నారు. ఆ విద్యార్థులను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

తక్షణ సాయం అందజేత

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని దురదకుంట గ్రామంలో హరిజన తిమ్మరాజు ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు మృతుడి భార్య రామాంజనమ్మకు గురువారం వైయస్సార్ బీమా కింద తక్షణసాయం రూ.10,000 అందజేశారు. మిగిలిన రూ.90,000 త్వరలో నామినీ అకౌంట్‌కు జమవుతుందన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, డీలర్ ఆంజనేయులు, నాయకులు బోయ మధు, రామాంజనేయులు, నాగేంద్ర, హెచ్.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీగా భీమిరెడ్డి



భీమిరెడ్డి చేత ప్రమాణం చేయిస్తున్న ప్రిసైడింగ్ అధికారి ఉషావర్ధిని

కుందుర్పి: మండల పరిషత్ ఉపాధ్యక్షుడు–1గా బసాపురం ఎంపీటీసీ సభ్యుడు భీమిరెడ్డిని సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి ఉషావర్ధిని, ఎంపీడీఓ లక్ష్మీనరసింహ తదితరులు మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీగా భీమిరెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వైస్ ఎంపీపీ సోమనాథ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం తెలిసిందే. నూతన ఎంపీపీని జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ,వైస్ ఎంపీపీ-2)శ్రీలక్ష్మి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి , ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు,అధికారులు సత్కరించారు. వైస్ ఎంపీపీగా అవకాశం కల్పించిన మంత్రి ఉషాశ్రీచరణ్‌కు నూతన వైస్ ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీశైలానికి ప్రత్యేక బస్సు

కళ్యాణదుర్గం రూరల్: కార్తీక మాసం సందర్భంగా కళ్యాణదుర్గం నుంచి శ్రీశైలానికి ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్టు డిపో మేనేజర్ రామచంద్ర గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రయాణికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



మాట్లాడుతున్న సీడీపీఓ వనజ అక్కమ్మ

కంబదూరు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లి చేయాలని ఐసీడీఎస్ సీడీపీఓ వనజ అక్కమ్మ సూచించారు. గురువారం తిమ్మాపురం గ్రామంలోని గురుకుల బాలికల కళాశాలలో ఆర్డీటీ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు బాల్య వివాహాల నిర్మూలన, లైంగిక వేధింపుల కట్టడిపై వివరించారు. కార్యక్రమంలో ఆర్డీటీ సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ, ప్రిన్సిపాల్ జయలక్ష్మి, వైద్యాధికారి ఆసియా తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అందరికీ మేలు

- విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపీ రంగయ్య, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి
- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి భారీ స్పందన



కణేకల్లు మండలం రచ్చుమర్రిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపీ రంగయ్య



వజ్రకరూరులోని సచివాలయం-1 వద్ద సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింయ్య

కణేకల్లు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతోందని, మళ్లీ జగన్ సీఎం అయితే అందరి జీవితాలు బాగుపడుతాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో గురువారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ తలారి రంగయ్యతో కలసి విప్ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామ నడిబొడ్డున నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటైన సభలో విప్ కాపు మాట్లాడారు. చంద్రబాబు పక్కా మోసగాడని అతన్ని నమ్మి మోస పోవద్దని ప్రజలకు సూచించారు. 2014 ఎన్నికల్లో రైతు రుణాలను మాఫీ, డ్వాక్రా అక్కాచెల్లెమ్మల రుణాలు మాఫీ అంటూ 610 హామీలిచ్చిన చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశాడన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. బాబుది దగాకోరు పాలనైతే జగన్‌ది సంక్షేమ పాలనన్నారు. ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ చంద్రబాబు, జగనన్న పాలనలో ఏ కుటుంబానికి ఎంత లబ్ధి జరిగింది? గ్రామాలు ఎంత అభివృద్ధి చెందాయనేది మార్పును గమనించాలన్నారు. నీతి, నిజాయతీతో పరిపాలన సాగిస్తున్న జగనన్న మరోమారు సీఎం కావాలని ఆశీర్వదించాలని ప్రజలకు విన్నవించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, నాయకులు ఆలేరి లక్ష్మీకాంతరెడ్డి వెంకటేశులు, హనుమంతు, పుల్లంపల్లి పెద్దిరెడ్డి, క్రిష్టారెడ్డి, బషీర్, ముత్తు, కెనిగుంట రామిరెడ్డి, కురుబ మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఏం చేశామో చెప్పే దమ్ము, ధైర్యం సీఎం జగన్ కల్పించారు

ఉరవకొండ/వజ్రకరూరు: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఏం చేశామో డిస్‌ప్లే బోర్డులను ఏటు చేసే దమ్ము ధైర్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మనకు కల్పించారని ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం ఉరవకొండ సచివాలయం -3 పరిధిలో ఏపీ వైనీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య, రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్నతో కలసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయ సమీపంలో పార్టీ జెండాను వారు ఆవిష్కరించి భారీ ర్యాలీగా చౌడేశ్వరీ కాలనీలోని సచివాలయం-3 కు చేరుకున్నారు. అనంతరం సచివాలయ పరిధిలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అమలు చేసిన ఖర్చు వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టీడీపీ హయంలో రైతులు, డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేస్తామని చెప్పి చంద్రబాబు మోసగించారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల కాలంలో 99 శాతం హామీలు నేరవేర్చి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కల్లిబుల్లి మాటలు చెప్పి మోసగించేందుకు మరోసారి మీ వద్దకు వస్తాడని, అలాంటి వారిని నమ్మవద్దు అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డీ చంద్రమౌళి, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ పార్వతమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ సుశీలమ్మ, సర్పంచ్ లలితమ్మ, బళ్లారి ఆసీఫ్, పామి డిసలీం తదితరులు పాల్గొన్నారు. అలాగే వజ్రకరూరు మండల కేంద్రంలోని సచివాలయం-1లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. సచివాలయం-1 వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డు, డిస్‌ప్లే బోర్డు వారు ఆవిష్కరించారు. మెయిన్‌బజార్ వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ జెండా వారు ఆవిష్కరించారు. అనంతరం గాంధీ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో వారు మాట్లాడారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌లను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, సర్పంచు మోనాలిసా, వైస్ ఎంపీపీ సుశీలారాణి, ఎంపీటీసీ ఫిరోజ్‌భాను, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, పార్టీ ఉపాధ్యక్షుడు రాకెట్లబాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవికాంతరెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, నాయకులు రఘుపతి, బెస్త ఆది, పట్టా ఖాజాపీరా, ఎద్దాటి రమేష్, ప్రభు దాస్, మున్నా, ఎం.రమేష్, వెంకటేష్, సామానాయక్, వీరభద్రగౌడ్, సర్పంచులు తదితరులు పాల్గొన్నా రు.

ముఖ్యమంత్రికి అండగా నిలుద్దాం

రాయదుర్గం రూరల్: ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతూ సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి అధికారంలోకి రావడం కోసం అండగా నిలుద్దామని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గొని ఉపేంద్రరెడ్డి అన్నారు. మండలంలోని డి.కొండాపురం గ్రామంలో గురువారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే ' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జునతో కలసి సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, మండల కన్వీనర్ హొన్నె మల్లికార్జున అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్ పాలనలో అక్రమాలు, లంచాలకు ఆస్కారం లేకుండా అర్హతే ప్రమాణికంగా అందించిన సంక్షేమ ఫలాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ప్రజల కోసం చేసిన మంచి పని ఒకటి కూడా లేదని దెప్పిపొడిచారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్, ఎంపీటీసీ శివప్ప, వాటర్‌షెడ్ చైర్మన్ ఆంజనేయులు, నాయకులు రేకులకుంట శివారెడ్డి, రామన్న, ఉడేగోళం పీఏసీఎస్ చైర్మన్ భీమన్న, సచివాలయాల మండల కన్వీనర్ మురహరి, నాయకులు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 5వ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ (ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి) కార్యక్రమం ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొని ఉపేంద్రరెడ్డి, కౌన్సిలర్ ముదిగల్లు చన్నవీరప్ప, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కౌన్సిలర్లు శ్రీలక్ష్మీ, గొని లావణ్య, ఫకృద్దీన్, వార్డు ఇన్‌చార్జ్‌లు పోరాళ్ల శివకుమార్, దివాకర్, గంగాధర్, మహేష్, ఓబ, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 4వ సచివాలయం పరిధిలోని 9వ వార్డులో గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ వలీబాషా, పార్టీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఫకృద్దీన్, కోఆప్షన్ సభ్యుడు నజీర్, వార్డు ఇన్‌చార్జ్ పోరాళ్ల శివకుమార్, నాగరాజు(ఓబ), సచివాలయాల కన్వీనర్ బుజ్జి, వలంటీర్లు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని మానిరేవు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఓబుళపతి, ఈఓఆర్‌డీ బాలాజీ, సచివాలయ కన్వీనర్ జోగిరెడ్డి, వెంకటేశులు, నాయకులు మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని పాలవెంకటాపురంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ గొల్ల రత్నమ్మ, ఎంపీటీసీ వరలక్ష్మి, నాయకులు పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, నజీర్, లక్ష్మీ ప్రసాద్, అయ్యన్న, జిన్నా మల్లి శివన్న, నాగరాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కంబదూరు: మండలంలోని నూతిమడుగులో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రామ్మోహన్, పార్టీ మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, సర్పంచ్ రాజగోపాల్, ఎంపీటీసీ సరస్వతి, నాయకులు వైఎస్ రమేష్, నాగరాజు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలోని యాటకల్లులో రాష్ట్రానికి జగనే ఎందుకుకావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ, మండల కన్వీనర్, సచివాలయ కన్వీనర్ శివయన్న యాదవ్, తిమ్మరాజు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామరావు, మాజీ ఎంపీపీ రామభీమప్ప, సర్పంచ్ ఈరన్న, నాయకులు హరినాథ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండలంలోని మలయనూరులో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల బ్రోచర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీనరశింహ, సర్పంచ్ గోవిందమ్మ, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీ కెంచమ్మ నాయకులు పెద్దరాజు, ఓబన్న, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: మండలంలోని గొటుకూరులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ రెడ్డి, సర్పంచ్ నాగమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీదేవి, వైస్ ఎంపీపీలు దేవ, సుబ్బమ్మ, పార్టీ మండల కన్వీనర్ రామచంద్ర, సింగిల్‌విండో అధ్యక్షుడు గంగాధర్, నేతలు రామ్మోహన్, నరేష్, వన్నూరప్పపాల్గొన్నారు.

బొమ్మనహాళ్: 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా మండలంలోని హనిమరెడ్డిపల్లి సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, సర్పంచ్ మారుతమ్మ, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, సర్పంచ్‌లు రమేష్, రామిరెడ్డి, ఉపసర్పంచ్ భక్తతుకారాం, నాయకులు గోపాల్, ఎర్రిస్వామి, సురేష్, మాల రామాంజినేయులు, ఆనంద్, అనంత్‌రెడ్డి, నాగిరెడ్డి, సంజీవ, ఈఓఆర్‌డీ, తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని గలగల గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గొని కాంతారెడ్డి, సర్పంచులు హేమక్క, రమేష్, ఎంపీటీసీలు పరమేశ్వరప్ప, గోవిందు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాగన్న, వైస్ సర్పంచ్ మేసే పాలయ్య ,సిద్దప్ప, నాగరాజు,వీరజ్జప్ప, బాషా, రవి, తిప్పేస్వామి, శివ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలే ప్రభుత్వానికి బ్యాక్ బోన్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి. చిత్రంలో ఎంపీపీ నరసింహులు, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య

ఉరవకొండ: బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కాదు వారే ప్రభుత్వానికి బ్యాక్ బోన్ క్లాసెస్‌గా మారారని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం ఎంపీ తలారి రంగయ్య అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలో ఉరవకొండ ఎంపీపీగా వెలిగొండ నరసింహులు ప్రమాణ స్వీకారోత్సవ సభ నిర్వహించారు. జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నర్సింహయ్య, ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, నాయకులు పామిడి వీరాంజనేయులు, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా, కురుబ, ఎంబీసీ, బెస్త, కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, వెంకటేష్, కేవీ రమణ హాజరయ్యారు. మండల రూరల్ అధ్యక్షుడు సుంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీపీగా రెండేళ్ల పాటు చంద్రమ్మ అద్భుతంగా పనిచేశారని, ప్రస్తుతం ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన నరసింహులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు సేవలందించాలన్నారు. నూతన ఎంపీపీకి ప్రతి ఒక్కరూ సహకరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు ఎంపీ, జెడ్పీ చైర్‌పర్సన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ నూతన ఎంపీపీ నరసింహులు అందరి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు కార్యక్రమంలో సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌రెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త ఓబన్న, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, పీఏసీఎస్ చైర్మెన్ షేక్షావలి, నాయకులు అశోక్, తేజోనాథ్, వడ్డే ఆంజనేయులు, పామిడి సలీం, వెలిగొండ సర్పంచ్ వీరాంజినేయులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎంపీడీఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కుష్బుకొఠారి, ఎంపీడీ అమృత్‌రాజ్ ఆధ్వర్యంలో ఎంపీపీ స్థానం కోసం ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. ఎంపీపీ స్థానానికి రాకెట్ల ఎంపీటీసీ శ్రీనాథ్‌రెడ్డి తదితరులు నరసింహులు పేరును ప్రతిపాదించగా మెజార్టీ సభ్యులు 20 మంది ఆమోదించారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ఎంపీపీగా నరసింహులుతో ప్రమాణస్వీకారం చేయించారు.


పేదల సంక్షేమానికి సీఎం పెద్దపీట



రాయదుర్గం: గొడిశెలపల్లిలో దెబ్బతిన్న కల్వర్టును పరిశీలించిన తర్వాత మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపీ రంగయ్య

రాయదుర్గం: పేద సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, అనంతపురం ఎంపీ తలారి రంగయ్య అన్నారు. డి హీరేహాళ్ మండలంలోని గొడిశెలపల్లి– కుద్లూరు దారిలో దెబ్బతిన్న కల్వర్టును ప్రజల విజ్ఞప్తి మేరకు వారు గురువారం పరిశీలించారు. ఇందుకు రూ.10 లక్షల నిధులు సమకూర్చాలని విప్ కాపు కోరారు. ఇందుకు ఎంపీ సానుకూలత వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న పీఆర్ డీఈ రామమోహన్‌రెడ్డి కి ఎస్టిమెంట్ సిద్ధం చేసి పనులు మొదలు పెట్టేలా ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విప్, ఎంపీ అక్కడే విలేకరులతో మాట్లాడారు.. జగన్ సైన్యం పేదలేనని, వచ్చే ఎన్నికల్లో వారే వైఎస్సార్‌సీపీ విజయానికి బ్రహ్మరథం పడతారన్నారు. టీడీపీ హయాంలో ఎన్నికలప్పుడు మాత్రమే ఎమ్మెల్యే, ఎంపీలు కనిపించే వారన్నారు. ఇప్పుడా పరిస్థితి మారిపోయిందన్నారు. గడిచిన ఐదేళ్ల అధికారం ఇస్తే గ్రామాల్లో పచ్చ నాయకులు ఏం చేశారో ప్రజలందరికీ తెలుసన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్‌రెడ్డి, కల్యం సురేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కాలనీ ముఖద్వారం ప్రారంభం



ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

కూడేరు: మండల కేంద్రంలోని అనంత వెంకటరెడ్డి కాలనీలో సుమారు రూ.2.5లక్షలతో నూతనంగా నిర్మించిన ముఖ ద్వారాన్ని గురువారం ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ప్రారంభించారు. దివంగత ఎంపీ జ్ఞాపకార్థం కాలనీకి పేరు పెట్టడం, ముఖద్వారం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం కాలనీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీధిలైట్లు, నీటి సమస్య ఉందని పలువురు ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అటు నుంచి కేజీబీవీని సందర్శించారు. విద్యార్థినులకు ఏర్పాటు చేసిన భోజన నాణ్యతను పరిశీలించారు అనంతరం జగనన్న కాలనీలో పర్యటించి ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. నిర్మాణాలు వేగవంతం చేయాలని హౌసింగ్ ఏఈ శేఖర్‌కు సూచించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు జయచంద్రనాయుడు, తిమ్మారెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివరావు, సంగప్ప, సుధాకర్ రెడ్డి,శైలాద్రి, తిరుపతయ్య, సతీష్, శంకరయ్య, బొజ్జన్న, పెద్దన్న, రఘు, రమణయాదవ్, నాగేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి, సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

కూడేరు: మండలానికి 132–33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైంది. సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన కోసం ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఏపీ ట్రాన్స్‌కో ఈఈ శ్రీధర్‌బాబు గురువారం మండలంలోని తిమ్మాపురం, చోళసముద్రం గ్రామాల్లో పర్యటించారు. త్వరగా అనువైన స్థలాన్ని ఎంపిక చేసుకొని సబ్‌స్టేషన్ నిర్మాణపు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ట్రాన్స్ కో అధికారులకు ఎమ్మెల్సీ సూచించారు. ఈఈ మాట్లాడుతూ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే చుట్టుపక్కల గ్రామాలకు లో ఓల్టేజీ సమస్య తీరుతుందన్నారు. కార్యక్రమంలో ఏడీ గౌస్ పీరాన్, ఆర్ఐ ప్రసన్నకుమార్, వీఆర్వో నరసయ్య, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

కో-ఆప్షన్ సభ్యుడిగా హబీబుల్లా



నియామక పత్రం అందజేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుబ్రమణ్యం

రాయదుర్గం: డి హీరేహాళ్ మండల కో–ఆప్షన్ సభ్యుడిగా హబీబుల్లా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుబ్రమణ్యం తెలిపారు. గురువారం కో–ఆప్షన్ ఎంపికకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మెజార్టీ ఎంపీటీసీ సభ్యులు హబీబుల్లాకు మద్దతు తెలపడంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎం.పవిత్ర, జెడ్పీటీసీ హసీనాబాను, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ బోజరాజ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, ఎంపీడీఓ బాస్కర్‌బాబు, తహసీల్దార్ ఈశ్వర్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా ఆధ్వర్యంలో డిక్లరేషన్ పత్రం అందజేశారు. కో–ఆప్షన్ సభ్యుడు మాట్లాడుతూ అవకాశం కల్పించిన విప్ కాపు రామచంద్రారెడ్డికి రుణపడి ఉంటానన్నారు. అనంతరం ఎంపీపీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కల్యం అనిత, రుద్రమ్మ, సూజి మహేష్, శివలింగ, తిప్పేస్వామి, గోవింద, సర్పంచులు శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున, బొమ్మన్న, పార్టీ నాయకులు సింగాడి జగదీష్, సురేష్‌యాదవ్, తొండె వెంకటేశులు, కల్యం సురేష్, సింగాడి మంజు, నాగయ్య, ఖాసీంపీరా, ఎర్రిస్వామి, శంభరప్ప పాల్గొన్నారు.

కో ఆప్షన్ సభ్యుడి ఎన్నిక ఏకగ్రీవం



కోఆప్షన్ సభ్యుడిని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కంబదూరు: మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడిగా కంబదూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకుడు ఎస్ఎండీ ఫయాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో కోఆప్షన్ సభ్యుడిగా ఉన్న మహబూబ్‌సాబ్ రాజీనామా చేయడంతో కోఆప్షన్ సభ్యుడి ఎన్నికకు నోటిఫికేషన్ జారీ అయింది. గురువారం కోఆప్షన్ పదవికి ఫయాజ్ నామినేషన్ దాఖలు చేశారు. ఒకే నామినేషన్ దాఖలు కావడంతో ఫయాజ్ కోఆప్షన్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రాజన్న ప్రకటించి ప్రమాణం చేయించారు. అయనను జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, పార్టీ మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, వైస్ ఎంపీపీ భీమేష్, తిమ్మరెడ్డి, ఎంపీటీసీలు కుమార్, మల్లేష్, సోమశేఖర్, మారెన్న, సర్పంచ్ రాజగోపాల్ తదితరులు సన్మానించారు.

అనారోగ్యంతో వీఆర్ఏ మృతి

బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు వీఆర్ఏగా పనిచేస్తున్న హనుమంతు (50) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ శ్రీనివాసులు తదితరులు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల కోసం రూ.25 వేలు ఆర్థికసాయం అందజేశారు. అలాగే సర్పంచ్ పరమేశ్వర, వీఆర్ఓ తిమ్మప్ప నివాళులర్పించారు.

సంక్షిప్త సమాచారం

గుడికట్ల సంబరాలను జయప్రదం చేయాలి

బొమ్మనహాళ్: అనంతపురంలో ఈ నెల 19న జరిగే గుడికట్ల సంబరాలను జయప్రదం చేయాలని కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోరంపల్లి ఆంజనేయులు, ఎన్నికల కమిటీ చైర్మన్ నెమలివరం ఈశ్వరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్కే మల్లికార్జున, రాష్ట్ర కమిటీ కార్యదర్శి కె.బసవరాజు కోరారు. గురువారం మండలంలోని ఉంతకల్లు గ్రామంలో గుడికట్ల సంబరాల పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో బొమ్మనహాళ్ సంఘం మండల అధ్యక్షుడు పరమేశ్వర, ఉపాధ్యక్షుడు ముత్తన్న, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ అధ్యక్షుడు హనుమంతప్ప, నాయకులు డాక్టర్ బసప్ప, కేవీ రెవన్న, కేవీ లేపాక్షి, శ్రీనివాసులు, నాగరాజు, కేవీ ప్రేమ్‌కుమార్, గాదిలింగ, మల్లప్ప, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బెస్త సంఘం అధ్యక్షుడిగా హరిప్రసాద్



ఉరవకొండ: బెస్త సంఘం మండలాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన బెస్త హరిప్రసాద్ నియమితులయ్యారు. గురువారం స్థానిక కరిబసప్పస్వామి మఠం ఆవరణలో నియోజకవర్గ బెస్త సంఘం అధ్యక్షుడు తిప్పయ్య, ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా హరిప్రసాద్, ఉపాధ్యక్షుడిగా సాయికృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా రామన్న, ఎర్రిస్వామి, కోశాధికారిగా ప్రవీణ్‌కుమార్, గౌరవాధ్యక్షులుగా వన్నూర్‌స్వామి, కృష్ణ, కమిటీ సభ్యులుగా ఓబుళేసు, ప్రభాకర్, లీలాప్రసాద్, రామాంజనేయులు, కుళ్లాయిస్వామి, వీరేష్, అనిల్, పక్కీరప్ప, గోపి, వన్నప్ప, సుధాకర్, ఎర్రిస్వామి ఎంపికయ్యారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్లలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, ఎంపీపీ రమావత్‌దేవి గురువారం తెలిపారు. కార్యక్రమానికి అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు హాజరు కావాలన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

రాయదుర్గం: కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లతో డి హీరేహాళ్ మండలం గొడిశెలపల్లికి చెందిన రఘు, రాయదుర్గం పట్టణానికి చెందిన హనుమంతప్ప పట్టుబడ్డారని సెబ్ సీఐ జయనాథ్‌రెడ్డి గురువారం తెలిపారు. వారి నుంచి 94 ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కర్ణాటక మద్యం విక్రయించినా, అక్రమ రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సోమశేఖర్, షఫీ, సిబ్బంది శివయ్య, ప్రతాప్, ఇమ్రాన్, జ్యోతి పాల్గొన్నారు.

ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయం

ఉరవకొండ/కూడేరు/ కంబదూరు/రాయదుర్గం టౌన్: గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయమని వక్తలు అన్నారు. ఉరవకొండ,కూడేరు, కంబదూరు, రాయదుర్గంలోని గ్రంథాలయాల్లో గురువారం గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు.